రాగం : తాళం : గానం :

రచన : కలగ కృష్ణమోహన్ సంగీతం : కె. రామాచారి

# 51. అనుక్షణమూ

ప || అనుక్షణమూ నీ తలపులతో నీవైపోయిన నేను
నినుచూడక క్షణమైనా నేనింక గడపలేను || అనుక్షణమూ ||

చ ||1 నా లోలోపల మెదిలే ప్రతి ఆలోచనలో నీవే
లోలో కొనలుసాగే ప్రతి ఆలాపనలో నీవే
నీవే .... నీవే... నా జీవితమంటే నీవే
ఈ వేళా... ఏ వేళా.. నీ కోసం నేను బ్రతికేను || అనుక్షణమూ ||

చ ||2 నీ ఊసులతో సాగే ప్రతిక్షణమూ ఇష్టం నాకు
నీ బాసలు నెమరేసే నా వలపంతా యిక నీకు
నాలో.. నీలో.. విరబూసే మమతలు మనకే
ప్రతి నిముషం.. నా హృదయం.. నీ కోసం వేచేసు || అనుక్షణమూ ||